:: " శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం " ::

:: రచన :- శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 26.09.2021 ::

:: గానం : శ్రీ జి. నాగేశ్వర నాయుడు, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి :

సీతా సమేత రామ శ్రీరామ । రాతి నాతిఁ జేసిన శ్రీరామ రామ ॥
సీతా సమేత రామ శ్రీరామ । రాతి నాతిఁ జేసిన శ్రీరామ రామ ॥
॥ సీతాసమేత ॥

**02.** చరణం :

ఆదిత్య కులమునందు అవతరించిన రామ ।
కోదండ భంజన రఘుకుల రామ ।
ఆదరించి విశ్వామిత్రు యాగము గాచిన రామ ।
వేద వేదాంతములో వెలసిన రామ ॥ ॥ సీతాసమేత ॥

**03.** చరణం :

బలిమి సుగ్రీవుపాలి నిధానము రామ ।
ఇల మునుల అభయము ఇచ్చిన రామ ।
జలధినమ్ము మొనను సాధించిన రామ ।
అలరు రావణ దర్పహరణ రామ ॥ ॥ సీతాసమేత ॥

**04.** చరణం :

లాలించి విభీషణుని లంక యేలించిన రామ ।
చాలి శరణాగత రక్షక రామ ।
మేలిమి శ్రీ వేంకటాద్రి మీఁద వెలసిన రామ ।
తాలిమితో వెలయు ప్రతాపపు రామ ॥ ॥ సీతాసమేత ॥

- - -